# ఆదిలాబాద్-మంచిర్యాల

# సూర్య





www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

మంగళవారం 25 జూన్ 2024 , పేజీలు 08


ప్రజావాణి దరఖాస్తుల

## పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

❖ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



వివరాలు 3లో

ప్రజావాణి ద్వారా

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి

● జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



వివరాలు3లో

ప్రజల సమస్యలను

## త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ జూన్ 24, సూర్య మేజర్ న్యూస్

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్



సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ప్రజల అర్జీలను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి, దరఖాస్తుల పరిశీలన చేపట్టి ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ధరణి, రెవెన్యూ, వ్యవసాయం, కొత్త రేషన్ కార్డులు, ఫించన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, భూ సమస్యల వంటి అంశాలపై ఫిర్యాదులు అధికంగా వచ్చాయని సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డీ.ఆర్ఓ భుజంగ్ రావు, ఆర్డీఓ రత్నాకళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు అందుతున్న ప్రభుత్వ పథకాలు,రిజర్వవేషన్స్ పై సమీక్ష

**ఆదిలాబాద్.జూన్ 24.సూర్య మేజర్ న్యూస్ :**

ఆదిలాబాద్ జిల్లాలోని వికలాంగుల జిల్లా స్థాయి సమావేశము జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సమవేశ మందిరములో సోమవారం నిర్వహించనైనది.దీనిలో ముఖ్యంగా వికలాంగులకు అందుతున్న ప్రభుత్వ పథకాలు,రిజర్వవేషన్స్ ప్రభుత్వ,ప్రవేట్ సంస్థల రిజర్వేషన్ రోస్టర్ సంబంధించినది అరగడం జరిగినది. ఇందులో భాగముగా ప్రజా పాలన, న్యూ రేషన్ కార్డు,యస్. హెచ్.జి. (వికలాంగుల) గ్రూప్స్ సదరం క్యాంపు, వికలాంగుల ఆసర పెన్షన్ సంబంధించిన గురించి జిల్లా కలెక్టరు అధికారులతో ప్రతి విషయంపై కూలం కుషంగా రివ్యు చేయడము జరిగింది. ముఖ్యంగా, బస్సు పాస్ గురించి, డి.యం., ఆర్.టి.సి,ని సదరం బ.డి. కార్డు పరిగణలోకి తీసుకొండి. అదేవిధంగా, వికలాంగులకు ప్రత్యేక అవసరం ఉన్న దగ్గర లైన్లో కాకుండా ప్రత్యేక కౌంటర్ పెట్టాలని కోరడమైనది. వికలాంగులకు బ్యాక్ లాక్ ఉద్యోగాలు త్వరగ నోటిఫికేషన్ విడుదల చేయలని కొరినారు.విగలాంగుల సంఘ భవనము పూర్తి చేయమన్నారు. బధిరుల ప్రత్యేక పాఠశాల 7వ తరగతి వరకు ఉన్నది కావున దానిని పైతరగతిలకు ఉన్నతికరించాలని బధిరులు కోరడమైనది. ప్రతి ప్రభుత్వ శాఖలలో 5 కంటే ఎక్కువ పోస్టులు ఉన్నప్పుడు వికలాంగులకు కూడ



పోస్టులలో పరిగణలోకి తీసుకొవలని జిల్లా కలెక్టరు ఆదేశాలు జారీ చేయడమైనది. వివిధ శాఖలకు వికలాంగుల ఎటువంటి సమస్యలు రాకుండా చూడాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ఇట్టి సమవేశానికి జిల్లా పరిషత్, సి.ఈ.ఓ, డి.యం.హెచ్.ఓ., డైరెక్టరు. రిమ్స్, జిల్లా విద్య అధికారి, డి.యం.. ఆర్.టి.సి., కమీషనర్, మున్సిపల్, ఇ.డి., యస్.సి. కార్పోరేషన్, జిల్లా ఉపాధి కల్పన అధికారి, యల్.డి.యం., డి.యస్.డి.ఓ, జి.యం. డి.ఐ.సి.డి.ఆర్.డి.ఎ (పెన్షన్) సిబ్బంది, జిల్లా సంక్షేమ అధికారి ,ఇతర లైన్ డిపార్టమెట్ సిబ్బంది, జిల్లా వికలాంగుల సంఘ అధ్యక్ష ,ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఏజెన్సీ ప్రాంతం మెగా డీఎస్సీ నిర్వహించాలి

**- జీవో నెంబర్ 3 ను యధావిధంగా కొనసాగించాలి**

**- సాగు చేస్తున్న పోడు భూములకు హక్కు పత్రాలు కల్పించాలి - ఆదివాసిలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలి - తుడుందెబ్బ నాయకుల డిమాండ్**

**ఉట్నూర్,జూన్ 24,సూర్య మేజర్ న్యూస్ :**

ఉమ్మడి జిల్లాలోని ఆదివాసి గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఉట్నూర్ ఐటిడిఏ ఏదుట తుడుం దెబ్బ నాయకులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఐటీడీఏ పీఓ అధికారిణి కుష్బూకి అందజేశారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ



జిల్లా అధ్యక్షులు పుర్క బాపూరావ్ మాట్లాడారు పోడు భూములు సాగుచేస్తున్న ఆదివాసి రైతులకు హక్కు పత్రాలు కల్పించి ఆదివాసిలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలన్నారు. జీవో నెంబర్ 3ను యధా విధంగా కొనసాగిస్తూ ఏజెన్సీ ప్రాంతం మెగా డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం 5వ షెడ్యూల్ లోని ఆర్టికల్ 342(1) ప్రకారం 1950నుండి స్థిర నివాసమే కాకుండా రాజ్యాంగం తయారయ్యే నాటికి ఎస్టి షెడ్యూల్ తెగ జాతిలో ఉన్న ఆదివాసీలైన గొండు,కొలం,తోటి, ప్రధాన్,నాయక పోడు,మన్నెవార్,చెంచు తదితర తెగలైన జాతులకే రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ ఫలాలు అందాలని ఆయన డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో రాజ్యాంగం కల్పించిన 5వ షెడ్యూల్,1/70 చట్టాలను అమలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యంతో నిర్వీర్యం అవుతుందని మండిపడ్డారు. తుడుం దెబ్బ



నాయకులు తల పెట్టిన ధర్నా కార్యక్రమనికి ఉమ్మడి జిల్లా నుండి భారీగా తరలి వచ్చారు. ఈ మేరకు ఐటీడీఏ పీఓ స్పందించి డిమాండ్ లను క్షుణ్ణంగా పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో ఆదివాసి నాయకులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూర్స పోచ్చయ్య , రాష్ట్ర



ప్రధాన కార్యదర్శిలు కొడప నగేష్, గోడం గణేష్,ఆసిఫాబాద్ తుడుం జిల్లా అధ్యక్షులు కొట్నక్ విజయ్,మహిళా సంఘం,జిల్లా అధ్యక్షురాలు గెడం రేణుక ప్రధాన కార్యదర్శి పెందుర్ పుష్పరణి,నాయకులు సోయాం రాందాస్,పుర్కా చిత్రు,తదితరులు తుడుం దెబ్బ నాయకులు పాల్గొన్నారు.

## బిటి వేస్తారా వేయరా...?

**- ఆదివాసి నాయకుల వినతి**

**తలమడుగు,జూన్ 24,సూర్య మేజర్ న్యూస్ :**

తలమడుగు మండలంలోని కప్పర్దేవి గ్రామానికి వెళ్లాలంటే బురద నుంచి వెళ్లే పరిస్థితి నెలకొందని ఆ గ్రామాన్ని దాదాపు ఆదివాసి గ్రామాలు పదికిపైన ఉన్నాయి.ప్రస్తుతం పాఠశాలలు ప్రారంభమయ్యాయి విద్యార్థులు మండల కేంద్రానికి చదువుకోడానికి రావడానికి సైతం విలు లేకుండా మారింది.పరిస్థితి రోడ్డును తీసేసి తవ్వేసిన కారణంగా వర్షాలు పడితే పూర్తిగా మురికి కాలువల మారుతుంది. సంవత్సరం కడుస్తున్న ఏ ఒక్కరు పట్టించుకోకపోవడం హాస్యస్పదం పక్కనే ఉన్న రోడ్డు వేశారు. ఈ రోడ్డుని మరిచారు ఎందుకో మరి అని ప్రశ్నిస్తున్నారు. ఆయా



గ్రామాల ప్రజలు సోమవారం ఎంపీడీవో శేఖర్‌కి వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. త్వరలో ఆ రోడ్డును ప్రారంభించక పోతే ఆదివాసి గ్రామాలు మహా ధర్నాకు సిద్ధమవుతాయని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్రి పటేల్ రామారావు, మందగూడ పటేల్ ధాంజీ, కప్పర్దేవి పాటలు శ్రీనివాస్, కోసాయి పటేల్ దాదా రావు, పల్సిబి పాటేల్ బాబురావు, పల్సి కె పాటేల్ చిన్ను ఆదివాసీ నాయకులు మాధవ్ కాంతు వినోద్ ఆయా గ్రామాల ప్రజలు ఉన్నారు.

గైర్హాజరు ఉద్యోగులకు

## ఫ్యామిలీ కౌన్సిలింగ్

**శ్రీరాంపూర్, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం రోజున శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కె 7, ఆర్కే ఎన్ టి, ఏరియా వర్క్ షాప్, ఏరియా స్టోర్స్ లలో 2023 సంవత్సరంలో కనీసం 100 మస్టర్లు చేయని వారికి, 2024 సంవత్సరంలో కనీసం 50 మస్టర్లు చేయని గైర్హాజరు ఉద్యోగులకు ఫ్యామిలీ కౌన్సిలింగ్ ఇన్చార్జి జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఇన్చార్జి జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం మీ అందరి అదృష్టమని, మీ తల్లిదండ్రులు ఉద్యోగం చేసిన సమయంలో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవని అన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి తమ యొక్క హాజరు శాతాన్ని పెంచుకొని సంస్థ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని సింగరేణి సంస్థ కల్పిస్తున్న సదుపాయాలు మరెక్కడ లేవని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇప్పటి నుండి అయినా ఉద్యోగులు ప్రతినెల 20 మస్టర్ల చేయాలని సూచించారు.ఈరోజు కౌన్సిలింగ్‌కు 93 మంది గైర్హాజరు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా , ఎస్ ఓ టు జి ఎం వి పురుషోత్తమ రెడ్డి,డీజీఎం పర్సనల్ పి అరవింద రావు ,డి వై సీఎంఓ డాక్టర్ పి రమేష్ బాబు , డివైపిఎం రాజేష్, సీనియర్ పిఓలు సంతన్ , పాల్ సృజన్ , తదితరులు పాల్గొన్నారు.



## తలసేమియా,సికిల్ సేల్,హిమోఫిలియా వ్యాధిగ్రస్తులకు వికలాంగుల సదరం సర్టిఫికెట్లు ఇవ్వాలి



**మంచిర్యాల టౌన్, జూన్ 24,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కలెక్టర్ ను ప్రజావాణి కార్యక్రమంలో తలసేమియా సికిల్ సేల్ హిమోఫిలియా రాష్ట్రంలోని వ్యాధిగ్రస్తులందరికీ అలాగే మంచిర్యాల జిల్లా వాసులకు వికలాంగుల సదరం సర్టిఫికెట్లు జీవో ఎంఎస్ నెంబర్ 5 తేదీ 13.06.2018 ప్రకారంగా వికలాంగుల సదరం సర్టిఫికెట్లు ఇవ్వాలని,ఈ జీవోను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదు అని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ అన్నారు.ఎన్నో వినతి పత్రాలు ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు విన్నవించుకున్నా గాని నేటి వరకు అమలు కావడం లేదు దీని పై మానవ హక్కుల కమిషనర్ కి తెలంగాణ ప్రభుత్వంపై పిటిషన్ ఇవ్వడం జరిగినది. ఈ పిటిషన్ ద్వారా మానవ హక్కుల కమిషన్ జస్టిస్ చంద్రయ్య జోక్యంతో,ఈ వ్యాధిగ్రస్తులకు వికలాంగుల సదరం సర్టిఫికెట్లు ఇవ్వడానికి సాఫ్ట్ వేరు విధివిధానాలు తయారు చేయడం జరిగినది. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వము ఇంతవరకు ఈ జీవో అమలు చేయడం లేదు అని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌కి వినతి పత్రం ఇచ్చారు.బెల్లంపల్లి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్స్ గర్ల్స్ పాఠశాలలో చదువుతున్న ఒక విద్యార్థినికి సికిల్ సెల్ ట్రైట్ ఉన్నదని,ఈ ట్రైట్ జబ్బు కాదు గాని, ఇది క్రానికల్ జబ్బు అని ఆ విద్యార్థిని టీసీ నీ తీసుకోమని పాఠశాలకు రావద్దని తెలుపుతున్నారు.అలాగే తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్స్ బాయ్స్ కోటపల్లిలో ఒక విద్యార్థి 5వ తరగతి,సికిల్ సెల్ ట్రైట్ ఉండడంతో బలవంతంగా టిసి ఇచ్చి ఇంటికి పంపించారు. ఇలా పాఠశాల ప్రిన్సిపల్ లకు వ్యాధి పట్ల అవగాహన లేక సికిల్ సెల్ ట్రైట్‌ను జబ్బుగా భావించి విద్యార్థులను చదవనీయకుండా వివక్షత చూపుతున్నారని కలెక్టర్‌కి వారి తల్లిదండ్రులతో హాస్టల్లో చదువుకునే అవకాశము కల్పించాలని తల్లిదండ్రులతో కలిసి కలెక్టర్‌కి వినతిపత్రం ఇచ్చారు.

## సరైన రోడ్డు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్న కొండపటార్ గ్రామస్తులు

**జైనూర్ జూన్24 సూర్య మేజర్ న్యూస్**

కోమరంభీం జిల్లా జైనూర్ మండలం గ్రామ పంచాయతీ



కొండపటార్ గ్రామానికి వెళ్తున్నారు రోడ్ సరైన.రోడ్డు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్న ఆదివాసులు కొండపటార్ దేవుడా గ్రామానికి చెందిన రోడ్డు వర్కు అటు సైడ్ ఇటు సైడ్ మట్టి పోసి వరకు ఆపడంతో వర్షానికి పడ్డ వాటర్ ఎటు వెళ్లకపోవడంతో వృధా లో ఆటో వెళ్లకపోవడంతో ఇబ్బంది పడుతున్న ఆదివాసులు ఎండాకాలం దుమ్ము రోడ్లపై పెద్ద పెద్ద గుంతలతో పెద్ద పెద్ద రాళ్లతో అష్ట కష్టాలు పడుతున్నారు.బంగారు తెలంగాణాలోని ఈ మారుమూల గ్రామాలు అభివృద్ధికి నోచుకోకుండా రోడ్డు వరకు కాంటాక్ట్ పై చర్యలు తీసుకోవాలని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర నాయకులు కూటి కెల శంకర్ గ్రామీణ పేదల సంఘం కొమురం భీమా జిల్లా అధ్యక్షుడు సీడం ధర్మం గ్రామ ప్రజలు అన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల

## పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి,జూన్ 24, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి. రాములు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన గాజుల రజిత తాను గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాల కొకు దరఖాస్తు చేసుకోగా తప్పుగా నమోదు అయినందని, సవరణ చేసుకోవాలని మున్సిపాలిటీ అధికారులు చెప్పారని, సవరణ ఆప్షన్ ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలోని మెయినోడ్కు చెందిన మంతెన భాస్కర్ తనకు కాంట్రాక్టర్ బస్తీలో రెడీమెడ్ బట్టల షాపు ఉందని, తనకు షాపుకు ఆనుకొని రాత్రికి రాత్రి అక్రమంగా టేలా నిర్మించడంతో పాటు తనకు షాపు పున:నిర్మాణంలో ఇబ్బందిగా ఉందని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాలకు చెందిన అల్లి లచ్చయ్య తనకు వేంపల్లి శివారులో గల పట్టా భూమిలో తన అనుమతి లేకుండా 12 విద్యుత్ స్తంభాలను వేయడం జరిగిందని, దీనితో తనకు వ్యవసాయం చేసుకునేందుకు ఇబ్బందిగా ఉందని, ఈ స్తంభాలను తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం దేవాపూర్కు చెందిన రొడ్డ రవికుమార్ తన దరఖాస్తులో దేవాపూర్ సిమెంట్ ఫ్యాక్టరీ వారు గిరిజనుల నుండి భూమిని లీజు తీసుకొని ఇట్టి భూమికి ప్రహారీగోడ నిర్మించి స్వాధీనం చేసుకోవడం జరిగిందని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరారు. దండేపల్లి మండలం ద్వారక గ్రామానికి చెందిన సూరినేని భీమరాజు తాను 10వ తరగతి వరకు చదువుకున్నానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తీకి చెందిన కొలిపాక శ్రీనివాస్ బెల్లంపల్లి పట్టణంలోని 18వ వార్డు కాంట్రాక్టర్ బస్తీలో ప్రధాన రహదారులు కబ్జాకు గురైందని, అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి ఉందని, మురుగు కాలువల నిర్మాణం పూర్తి చేయకపోవడంతో మురుగు నీరు ఇళ్ళలోని వస్తుందని ఇతర అనేక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన అల్లి పరమేష్ తన భూమిలో పైప్లైన్, రోడ్డు నిర్మాణం జరిగిందని, ఆ సమయంలో మా ఇంట్లో ఒకరికి మున్సిపల్ ఉద్యోగం, నష్టపరిహారం ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదని, ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 50 దరఖాస్తు అందాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి ద్వారా

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి

**- జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 24 జూన్ సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కారమయ్యేవిధంగా కృషి చేయడం జరుగుతుందని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో గల సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ (స్థానిక సంస్థలు), దాసరి వేణు (రెవెన్యూ), ఆసిఫాబాద్, కాగజ్నగర్ రాజస్వమండలాధికారులు లోకేశ్వరరావు, కాశబోయిన సురేష్తో కలిసి కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే



ప్రజావాణికి జిల్లా అధికారులు ఖచ్చితంగా హాజరు కావాలని, రానివారికి షోకాజ్ నోటీసులు అందజేయాలని ఆదేశించారు. శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులను పరిశీలించి, పెండింగ్లో ఉన్న అర్జీదారుల దరఖాస్తులను వచ్చే వారంలోగా పరిష్కారం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఆసిఫాబాద్ మండలం, జన్కాపూర్ గ్రామానికి చెందిన చునార్కర్ లలిత దివ్యాంగ పింఛను కొరకు దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలానికి చెందిన లింగంపల్లి ప్రశాంత్ గౌడ్ సబ్సిడీ డబ్బుల మంజూరీ కొరకు దరఖాస్తు అందజేశారు. సిర్పూర్ టి మండలం, డోర్పల్లి గ్రామానికి చెందిన రాంటెంకి కమల్నాథ్ తన భూమిని ఇతరులు పట్టా చేసుకున్నందున విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని దరఖాస్తు అందజేశారు. కెరమెరి మండలం ధనోరా గ్రామానికి చెందిన జాదవ్ విఠల్ వృద్ధాప్య పింఛన్ మంజూరు కొరకు దరఖాస్తు చేసుకున్నారు. సిర్పూర్-టి మండలం పారిగాం గ్రామానికి చెందిన డుర్కి హరీష్ కుమార్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకున్నారు. ఆసిఫాబాద్ మండలం వాడిగూడ గ్రామానికి చెందిన కుడిమెత రాజ్యలక్ష్మి ఆయా పోస్టు ఇప్పించాలని దరఖాస్తు చేసుకున్నారు. బెజ్జూరు మండలం పోతేపెల్లి గ్రామానికి చెందిన ఎనుక చిన్నయ్య తన భూమి ప్రాణహిత చేవెళ్ళ కాలువలో ముంపునకు గురైనందున నష్టపరిహారం ఇప్పించుట కొరకు దరఖాస్తు అందజేశారు. తిర్యాణి మండలం మాణిక్యాపూర్ గ్రామానికి చెందిన మడావి సూరు తన భూమిని కొలతలు చేయుట కొరకు దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాన్ బోల్తా పడి ప్రయాణానికి ఇబ్బంది

**కడెం,జూన్ 24 సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని గండి అటవీ ప్రాంతంలో ప్రమాదవశాత్తు నిర్మల్ ఆదిలాబాద్ జిల్లాల ప్రధాన రహదారిపై సోమవారం ఐచర్ వ్యాన్ బోల్తా పడింది. ఆదిలాబాద్ నుండి మంచిర్యాల వైపు వెళు తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో డ్రైవర్కు స్వల్ప గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. ప్రధాన రహదారికి అడ్డంగా ఐచర్ వాహనం పడడంతో ఆదిలాబాద్ - మంచిర్యాల జిల్లాల మధ్య గంటల తరబడి రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు బస్సుల్లో ఉక్కపోతతో నానా అవస్థలు పడుతున్నారు. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడినట్లు వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



వసతి గృహాల్లో చేరేందుకు

## దరఖాస్తుల ఆహ్వానం

**- షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్**

**ఆసిఫాబాద్, 24 జూన్ ,సూర్య మేజర్ న్యూస్**

2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖకు చెందిన బాలుర వసతి గృహం, కళాశాల వసతి గృహం, ఆసిఫాబాద్లో ప్రవేశాల కొరకు విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రీ మెట్రిక్ వసతి గృహం నందు 40 సీట్లు, పోస్ట్మెట్రిక్ వసతి గృహంలో 86 సీట్లు ఉన్నాయని తెలిపారు. అర్హతగల విద్యార్థులు బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి, ఆసిఫాబాద్ ఫోన్. నెం. 9441170044 ను సంప్రదించగలరని తెలిపారు.

## మహిళల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం

**ఆసిఫాబాద్ ప్రతినిధి 24 జూన్ సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశానూసరం జిల్లాలోని కెరమేరి మండలం గోయగం గ్రామంలో జడ్ పి హెచ్ స్ పాఠశాలలో షీ టీం అవగాహన కార్యక్రమంలో షీ టీం ఇంచార్జ్ సునీత షీటీం గురించి వివరిస్తూ విద్యార్థులందరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ,అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని ,అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి తెలియని లింకులను ప్రెస్ చేయవద్దని వివరించారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930



అనే టోల్ ఫ్రీ నెంబర్కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని, దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100,షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలని,ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి T-SAFE APP ( Travel Safe)ను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ని సంప్రదించి ,వారి సమస్యలను పరిష్కరించుకొవాలని తెలపడం జరిగినది.ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని,అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలి అని,సోషల్ మీడియాను వాడుతున్న వారు వాటి పరిధిని తెలుసు కోవాలని అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని,ఒక వేళ సోషల్ మీడియాలో హరాస్మెంట్,సైబర్ క్రైమ్కు గురి అయితే తక్షణమే షీ టీమ్ కానీ,పోలీసులకు కానీ సంప్రదించాలని తెలియపర్చనైనది.ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది,తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ని సంప్రదించాలని,షీ టీంకి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గొప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని ,ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్ 8712670564 కి తెలియచేసినచో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలోలో స్కూల్ యాజమాన్యం అయినవు ప్రకాష్ ఉపాధ్యాయులు షీ టీం సిబ్బంది హెచ్సి. సునీత, డబ్ల్యూపిసి.శ్రీలత,కెరమరి పోలీస్ స్టేషన్ సిబ్బంది హెచ్సి. మురహరి, పిసి. జంగు పాల్గొనడం జరిగింది.



## ఆసుపత్రి భవనం పూర్తి అయ్యేది ఎప్పుడు..?

### - ప్రజల ఆవేదన అరణ్య ఆరోధనేనా..?

**బోథ్, జూన్ 23,సూర్య మేజర్ న్యూస్**

గత ప్రభుత్వం అట్టహాసంగా 12 కోట్లతో మొదలు పెట్టిన బోథ్ వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులు మధ్యలోనే ఆగిపోయాయి.రెండు సంవత్సరాలు కావస్తున్న పనులు ముందుకు సాగడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.వంద పడకలతోకూడిన నూతన ఆసుపత్రిభవనం ప్రారంభమైతే మండలంలోని ఎంతోమంది ప్రజలకు మెరుగైన వైద్యం అందే అవకాశం ఉండేది.గడుస్తున్న ఇన్ని సంవత్సరాలుగా మెరుగైన వైద్యం కోసం ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లక తప్పడం లేదు.దీని



పైన బోథ్ ప్రభుత్వ ఆస్పత్రి సూపర్డెంట్ రాజేంద్రప్రసాద్‌ను వివరణ కోరగా, ఇప్పటివరకు ప్రభుత్వ ఆసుపత్రి పనులు రెండు కోట్ల వరకు జరిగాయని బిల్లులు రాకపోవడం వల్లే పనులు జరగడంలేదని తెలిపారు.బిల్లుల కోసం ఎమ్మెల్యేల,మంత్రుల దృష్టికి ఎన్నోసార్లు తీసుకువచ్చిన బిల్లులు రావటం లేదని అందువల్లే పనులు ముందుకు సాగట్లేదు అని తెలిపారు.కాంట్రాక్టర్ శంకర్రావు తనతో మాట్లాడుతు బిల్లులు రానిదే పనులు చేయడానికి వీలుకాదని తేల్చి చెప్పినట్టు తెలిపారు.కాగా ఎవరు ఏమి చెప్పిన ప్రజలకు మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనే ఉందని,ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని ఆస్పత్రి భవనమును తొందరగా పూర్తి అయ్యేటట్లు చూడాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు- బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత

**బెల్లంపల్లి, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణ వార్డులలోని లోతట్టు ప్రాంతాలలో భారీ మురుగు నీటి నాళాలు పూడికతీత పనులు కొనసాగుతున్నాయని రానున్న వర్షాలను దృష్టిలో ఉంచుకొని వర్షపు నీరు మురుగునీరు రోడ్లపైకి వచ్చి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత అన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి 2వ వార్డు ప్రాంతంలోని డ్రైనేజీలో చెత్త చెదారంతో కూలిపోయి వర్షపు నీరు రోడ్డుపైకి రావడంతో వార్డు ప్రజల యొక్క అభ్యర్థన మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత కు సమాచారం అందించడంతో తక్షణమే వార్డు కౌన్సిలర్ అక్కడికి చేరుకొని మునిసిపల్ సానిటేషన్ సిబ్బందితో డ్రైనేజీని శుభ్రం చేయిస్తూ రోడ్డుపైకి వచ్చిన నీరుని దయనేదిలోకి మళ్లీ పనులు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పలు చర్యలు చేపడుతున్నామని అన్నారు. మరియు 27వ వార్డులో ఉన్నటువంటి పెద్ద కాలువలో మురుగునీరు అంతా జమ కావడంతో వార్డు కౌన్సిలర్ తడక పద్మావతి జెసిబి తెప్పించి పెద్ద కాలువ పూడిక తీపించడం జరిగింది. మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 19వ వార్డులో నూతన వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ విక్రయ దారులకు త్వరలో అలాట్మెంట్ జరుగుతుంది కనుక అక్కడ ఉన్నటువంటి చెత్తను శానిటేషన్ కార్మికులతో శుభ్రం చేయించడం జరిగింది. రానున్న రోజుల్లో వర్షాకాలం పట్టణంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండాలని ప్రజలు మురికి నీటితో ఇబ్బంది పడకుండా చూడాలని మునిసిపల్ అధికారులకు సిబ్బందికి ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేత, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఏ ఈ సందీప్, మున్సిపల్ కౌన్సిలర్లు అప్సర్, మాజీ కౌన్సిలర్ దిబ్బటి రమేష్, మున్సిపల్ జవాన్లు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం

## ట్రైనింగ్ సెంటర్‌ను బోథ్ లో ఏర్పాటు చేయాలి

### - జిల్లా స్క్రీనింగ్ కమిటీ సభ్యుడు గొర్ల రాజు యాదవ్

**బోథ్, జూన్ 24,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లాలో చేతి వృత్తుల చేస్తున్న 6063 మంది ఔత్సాహికులు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి అప్లై చేసుకుని ఉన్నారని జిల్లా కలెక్టర్‌కు పీఎం విశ్వకర్మ యోజన ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ తెలిపారు.విశ్వకర్మ యోజన పథకం కింద లబ్ధిదారుల ఎంపిక సంబంధించిన స్క్రీనింగ్ కమిటీ సమావేశం ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జరిగింది. అప్లై చేసుకున్న వాళ్లే కాక నూతనంగా అప్లై చేసుకోవడానికి అనుమతి



ఇవ్వాలని, ఇంకా కొన్ని చేతి వృత్తుల వారిని ఈ పథకంలో చేర్చాలని,బోత్ నియోజకవర్గ కేంద్రంలో విశ్వకర్మ యువజన పథకం ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆదిలాబాద్ జిల్లా స్క్రీనింగ్ కమిటీ సభ్యులు గొర్ల రాజు యాదవ్ కలెక్టర్‌కి విన్నవించారు .అనంతరం శాలువాతో సన్మానించి లబ్ధి దారులు ఎంపిక ప్రక్రియ నిరంతరము జరగాలని విన్నవించారు.ఈ వినతి పైన సనుకూలంగా స్పందించిన కలెక్టర్ బోథ్ నియోజకవర్గ కేంద్రంలోనే ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ జిఎం పద్మభూషణ రాజు, ఆర్డీవో, డిపిఓ, డిఎల్పిఓ, సిఎస్ఆర్, జెడ్పి సీఈఓ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రెండు అక్రమ ఇసుక లారీలు పట్టివేత



**జైనూర్ జూన్24 సూర్య మేజర్ న్యూస్**

జైనూర్ పోలీస్ వారు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు లారీలను పట్టుకుని కేసు నమోదు చేయటం జరిగింది. వివరాల్లోకి వెళ్లితే ఉదయం 6 గంటలకు జైనూర్ లోని అంబేద్కర్ సెంటర్ వద్ద జైనూర్ సీఐ మరియు వారి సిబ్బందితో వాహనాలు తనికి చేయుచుండగా ఆసిఫాబాద్ వైపు నుండి TS 01 UC 2302 ,TS 01 UC 1989 అను రెండు లారీలు ఇసుక లోడ్ తో రాగా వాటిని ఆపి తనికి చేయగా ఇసుకకు సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకపోవటంతో వాటి డ్రైవర్లు అయిన హక్ రమేష్ , జగన్ లను విచారించగా, వారి లారీ యజమానులు అయినా నానక్ మరియు గోపాల్ అనువారి ఆదేశాల మేరకు ఈ రెండు లారీలను చెన్నూరులోనీ గోదావరినదిలో నుండి దొంగతనంగా ఇసుక లోడ్ చేసుకొని ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అదిలాబాద్ పట్టణంకు రవాణా చేస్తునాము అని చెప్పటం జరిగింది. ఈ రెండు లారీలను పంచనామా నిర్వహించిన అనంతరం కేసు నమోదు చేయటం జరిగింది అని జైనూర్ సీఐ అంజయ్య తెలపటం జరిగింది, ఎవరైనా ఇసుకను ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తే కేసు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలపటం జరిగింది.



### లేబర్ కార్డు ఉపయోగాలపై

## అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలి



**బెల్లంపల్లి, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని 2వ వార్డులో అధిక శాతం రోజు వారి కూలి పని చేసుకుని బ్రతికే కార్మికులు ఉన్నందున వారి క్షేమన్ని దృష్టిలో ఉంచుకొని వారికోసం 2వ వార్డులో లేబర్ కార్డు అవగాహనా సదస్సు ఏర్పాటుచేసి లేబర్ కార్డు యొక్క పూర్తి ఉపయోగాలపై అవగాహనా కల్పించాలని అర్హులైన ప్రతి కార్మికుని లేబర్ కార్డు తీసుకునేలా చూడాలని సోమవారం రోజున బెల్లంపల్లి లోని సహాయ కార్మిక అధికారికి, బెల్లంపల్లి లేబర్ అధికారికి 2వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ షేక్ అప్సర్ వినతి పత్రం అందజేశారు.

## కారుణ్య నియామక పత్రాలు అందజేత




**శ్రీరాంపూర్, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ సింగరేణి ఏరియాలో 102 మంది యువతి యువకులకు కారుణ్య నియామక పత్రాలను సోమవారం రోజున జిఎం కార్యాలయంలో శ్రీరాంపూర్ ఇన్చార్జి జి ఎం ఎం శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దక్షిణ భారతదేశంలో సింగరేణి సంస్థ దేశానికే తలమానికంగా ఉందని అన్నారు. కొత్తగా సింగరేణిలో చేరుతున్న ఉద్యోగులు లైట్ జాబ్ కొరకు ప్రయత్నం చేయకుండా సాధ్యమైనంత వరకు గైర్హాజరు కాకుండా ఉద్యోగం చేసుకోవాలని సూచించారు. రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధిస్తూ సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఉద్యోగాన్ని కల్పించిన తల్లితండ్రులను, అత్తమామలను మంచిగా చూసుకోవాలని తెలిపారు. క్రమశిక్షణతో సీనియర్ ఉద్యోగుల సలహాలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఇప్పటివరకు 3424 మంది ఉద్యోగులకు సింగరేణి సంస్థ నియామక పత్రాలు అందజేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, ఎస్ ఓ టు జి ఎం పురుషోత్తం రెడ్డి, డీజీఎం పర్సనల్ అరవిందరావు, పర్సనల్ మేనేజర్ రాజేశ్వర్ రావు, సీనియర్ పిఓ కాంతారావు, ఉద్యోగులు, ఉద్యోగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాఠశాల బంద్ నకు పిలుపునిచ్చిన ఎబివిపి

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**




రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 26 న పాఠశాల బంద్ నకు ఎ బి వి పి నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభం అయి 15 రోజుకు గడుస్తున్న పుస్తకాలు పంపిణి చేయకపోవడం విద్యార్థుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని నాయకులు మండి పడ్డారు. రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని,పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఖానాపూర్, కడెం, పెంబీ, దస్తూరాబాద్ మండలాలో ఉన్న ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు స్వచ్ఛందంగా మూసివేసి సహకరించాలని నాయకులు కోరారు. ఇందులో ఎస్ ఎఫ్ ఎస్ జిల్లా కన్వీనర్ దుర్గ ప్రసాద్, మహేష్, శివ తదితరులు అన్నారు.

### యువత మాదక ద్రవ్యాలకు

# దూరంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే**



**ఆసిఫాబాద్ ప్రతినిధి 24 జూన్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణాను అరికట్టాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో గల కాన్ఫరెన్స్ హాలులో ఈ నెల 26న ప్రపంచ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవ నిర్వహణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యాన్ని కోల్పోవడమే కాకుండా కుటుంబమంతా ఆర్థికంగా నష్టపోతారన్నారు. విద్యార్థులు, యువత చెడువ్యసనాలకు అలవాటు పడకుండా అధికారులు అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ మాదకద్రవ్య నివారణా దినోత్సవం రోజున కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్యార్థులు, యువకులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, అధికారులతో సమావేశం నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. అలాగే మాదకద్రవ్యాల వినియోగం వలన వచ్చే నష్టాలపై పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందచేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఎన్‌టిఏ సంస్థని

# ప్రక్షాళన చేయాలని

**- జాతీయ విద్యార్థి సమైక్య నాయకులు.**

**మంచిర్యాల టౌన్, జూన్ 24,సూర్య మేజర్ న్యూస్ :**

నీట్, నెట్ పరీక్షలు సక్రమంగా నిర్వహించడంలో విఫలం అయినటువంటి అవినీతి,అసమర్థ ఎన్ టి ఏ సంస్థని ప్రక్షాళన చేయాలని జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ సోమవారం మాట్లాడుతూ  దేశంలో ప్రతిష్టాత్మక పరీక్ష లైన నీట్,నెట్ పరీక్షలలో నెలకొన్న అవకతవకలపై సిబిఐ చే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ,నెట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలు గుర్తించడానికి సి.బి.ఐ విచారణకు ఆదేశించటాన్ని జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర కమిటీ స్వాగతిస్తుందన్నారు. నీట్,నెట్ పరీక్షలు నిర్వహించడం లో విఫలం అయినటువంటి ఎన్ టి ఏ సంస్థని పూర్తి ప్రక్షాళన చేసి బాధ్యులైనటువంటి అధికారులను వెంటనే తొలగించి విద్యార్థులకు న్యాయం చేయాలనీ,రాబోవు రోజుల్లో నిర్వహించే పరీక్షల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.



### జిల్లాలో మిషన్ పరివర్తన కార్యక్రమాన్ని

# సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,జూన్ 24,సూర్య మేజర్ న్యూస్ :**




జిల్లాలో మాదకద్రవ్యాల/గంజాయి/మత్తు పదార్థాలను నిరోధించడంలో భాగంగా మిషన్ పరివర్తన కార్యక్రమాన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, ఆబ్కారీ- మద్యనిషేధ శాఖ అధికారి నందగోపాల్, డ్రగ్ ఇన్స్పెక్టర్ చందన, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా సంక్షేమాధికారి చిన్నయ్య,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్,ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్రెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి సంతోష్కుమార్ ఇతర అధికారులతో కలిసి మత్తు పదార్థాలు / మాదకద్రవ్యాల విక్రయం,వినియోగాల నిరోధం,మిషన్ పరివర్తన కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాలు, గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయం,వినియోగం పూర్తి స్థాయిలో నిరోధించడంలో భాగంగా మిషన్ పరివర్తన్ కార్యక్రమాన్ని పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు.విద్యా సంస్థలలో విద్యార్థులకు మాదకద్రవ్యాలు, గంజాయి ఇతరత్రా మత్తుపదార్థాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని, అసాధారణ ప్రవర్తన కలిగిన విద్యార్థులను గుర్తించి కౌన్సిలింగ్ ద్వారా మార్పు తీసుకురావాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని నిర్మూలించడానికి వసతిగృహాలు, కళాశాలలు, పాఠశాలల విద్యార్థులను డ్రగ్స్ (మద్యం, గంజాయి, సిగరెట్లు ఇతరత్రా) ప్రభావితం చేసే ప్రక్రియను గుర్తించి సమాచారాన్ని సేకరించి అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. డ్రగ్స్ సంబంధిత విషయాలపై చికిత్స కోసం వచ్చిన వ్యక్తులను గుర్తించి,ఆ వ్యక్తి నుండి పూర్తి సమాచారాన్ని పొందేందుకు ఆరోగ్య శాఖ ముఖ్య పాత్ర పోషించాలని, పునరావాస కేంద్రాలను నిర్వహించాలని తెలిపారు. ఆబ్కారీ-మద్యనిషేధ, ఆదాయ పన్ను శాఖల అధికారులు సమన్వయంతో చట్ట విరుద్ధంగా మద్యం, గంజాయి, సిగరెట్లను విక్రయించే లైసెన్స్ లేని దుకాణాలను సీజ్ చేయాలని, డ్రగ్స్ హాట్స్పాట్లను గుర్తించి తనిఖీలు చేపట్టి సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణలో జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సి.డి.పి.ఓ.లు,అంగన్వాడీ,ఆశా కార్యకర్తలు తమ పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో గంజాయి సాగు జరుగకుండా మండల స్థాయి అధికారుల సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ఉల్లంఘనకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎక్కడైనా మత్తు పదార్థాల నిల్వ ఉన్నట్లు తెలిస్తే వెంటనే పోలీస్ నంబర్ 100, ఆబారీ, మద్యనిషేధ శాఖ నం.18004252523లలో సమాచారం అందించి తగ్గుముఖం పట్టేలా సమన్వయంతో పని చేయాలని, పట్టణ ప్రాంతాలు, కాలనీలు, పాఠశాలలు, హెూటళ్ళు, విక్రయ ప్రాంతాలపై నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని, అన్ని కళాశాలలు, పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో మాదకద్రవ్యాల నిరోధంపై ప్రతిజ్ఞ చేయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి వినోద్కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ టీచర్స్ & హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలి

**- ఏఐటియుసి. జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు**

**మంచిర్యాల,జూన్ 24,సూర్య మేజర్ న్యూస్ :**

అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం 26 వేలు, హెల్పర్లకు 21



వేలు చెల్లించాలి మరియు రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్స్‌కు 2 లక్షలు రూపాయలు హెల్పర్లకు లక్ష రూపాయల ఇవ్వాలని గత ప్రభుత్వం సమ్మె కాలంలో ఇస్తామని ప్రకటించింది. టీచర్లకు లక్ష రూపాయలు హెల్పర్లకు 50 వేలు ఇస్తానని జిఓ. రిలీజ్ చేసింది. ఇది ముమ్మాటికి తప్పు 40 సంవత్సరాలు సేవ చేసిన వీళ్ళకి రిటైర్మెంట్ బెనిఫిట్ కూడా సరిగా ఇవ్వకపోవడం అనేటువంటిది దుర్మార్గపు చర్య ఆ జిఓ.ను రద్దుచేసి నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కనీస వేతనం 26,000 చెల్లించాలని అదేవిధంగా రిటైర్మెంట్ అయిన సందర్భంలో టీచర్లకు రెండు లక్షలు హెల్పర్లకు లక్ష రూపాయలు ఇవ్వాలని కోరుతున్నాం.అంగన్వాడి టీచర్లకు ట్యాబ్ అందించాలి కోరుతున్నాం.ఈ కార్యక్రమంలోకలిందర్ అలీ ఖాన్,మిట్టపల్లిపోలు,కృప,పద్మ, రాజవ్వ,స్వర్ణలత, విజయ, ఏసుమని ,అనసూయ,శిరీష,వసుందర లు పాల్గొన్నారు.

### రైతును రాజు చేయడమే

# కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

**- బస్టాండ్ స్కూల్ పునః ప్రారంభం - ప్రయివేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు - ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తుందని ఖానాపూర్ నియోజవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఖానాపూర్ మండలంలోని తెలంగాణ చౌక్ వద్ద ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ..సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. అసెంబ్లి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడం వల్ల రైతుల్లో ఆనందం వ్యక్తం మవుతుందనీ  పేర్కొన్నారు.రైతును రాజు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ వల్లే రైతుల అభివృద్ధి సాధ్యమవుతోందని అన్నారు.అనంతరం మండల కేంద్రంలో గతంలో మూతబడిన ఉర్దూ మీడియం పాఠశాలలో (బస్టాండ్ స్కూల్) ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను నేడు మళ్ళీ పున:ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అద్భుతంగా తీర్చిదిద్దడం జరుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోనికేని దయనంద్, జనరల్ సెక్రెటరీ షబ్బీర్ పాషా పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, వైస్ ఛైర్మన్ కావలి సంతోష్,కౌన్సిలర్ కిషోర్ నాయక్,నాయకులు అమనుల్లా ఖాన్,పరిమి సురేష్,షౌకత్ పాషా,మాదిరే సత్యనారాయణ, శేషాద్రి,మ్యాదరి రాజేశ్వర్ రమేష్,వసే ఖాన్,జియా షాకిర్,రైతులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు,బర్కత్ పుర యూత్ సభ్యులు తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య

మంగళవారం 25 జూన్ 2024

జిల్లాలో సికిల్ సెల్ నిర్మూలన

# దిశగా కృషి చేయాలి

### - కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి జయ



**మంచిర్యాల ప్రతినిధి,జూన్ 24, సూర్య మేజర్ న్యూస్ :**
సికిల్ సెల్‌ను పూర్తి స్థాయిలో నిర్మూలించే దిశగా చర్యలు తీసుకోవాలని కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి జయ అన్నారు. సోమవారం ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్లోని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి సర్వేశ్వర్‌రెడ్డి, వైద్య-ఆరోగ్యశాఖ కార్యదర్శి డా. అమర్సింగ్తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, వైద్య-ఆరోగ్యశాఖ, సంబంధిత శాఖల అధికారులతో సికిల్ సెల్ నిర్మూలనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం క్రింద సికిల్సెల్ బాధితులకు అందిస్తున్న వైద్య సేవలు,కల్పిస్తున్న సౌకర్యాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని,సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు ప్రతి రోజు తీసుకోవలసిన పౌష్టిక ఆహారంపై వివరించాలని,పాఠశాలలు,ఆశ్రమ / గురుకుల పాఠశాలలు, బాధితులు అధికంగా ఉండే ప్రాంతాలలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రభుత్వం నుండి అందించిన పాయింట్ ఆఫ్ కేర్ టెస్ట్ కిట్లను బాధితులకు చేయాలని, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి రోజు వివరాలను నమోదు చేయాలని తెలిపారు.బాధితులకు స్క్రీనింగ్ టెస్ట్లో వ్యాధి ఉన్నట్లుగా నిర్ధారణ అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా టి-హబ్‌లో హెచ్.పి.ఎల్.సి.పరీక్ష నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.సికిల్ సెల్ వ్యాధి జన్యు పరంగా సంక్రమిస్తుందని,ఎర్ర రక్తకణాలు తమ రూపాన్ని మార్చుకొని రక్తనాళాలలో రక్తం ప్రవహించడంలో ఇబ్బందులు ఏర్పడి చచ్చుపడిపోవడం, ఎముకలు బలహీనం అవుతాయని, ఇతర అనేక వ్యాధులకు కారణమవుతాయని అన్నారు.ఈ వ్యాధిని తొలిదశలోనే గుర్తించి నిరోధించడానికి తగు చర్యలు తీసుకొనేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జూలై 3వ తేదీ వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సికిల్సెల్ నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 149 ఉప కేంద్రాలు, 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానాలలో, ఆశ కార్యకర్తల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలోని ప్రత్యేక ప్రచార శిబిరాలలో పరీక్ష సౌకర్యాలు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి గంగారాం, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత,ప్రోగ్రాం అధికారి డా.ఫయాజ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### దేగాం గ్రామంలో ఘనంగా భీమన్న దేవుని పండుగ

**భైంసా,జూన్ 23,సూర్య మేజర్ న్యూస్**
భైంసా మండలం దేగా గ్రామంలో భీమన్న దేవుని పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డప్పు వాయిద్యాలతో ఘనంగా దేవునికి నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని దేవున్ని ప్రార్థించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు,పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మాటేగాం గ్రామంలో

### ఘనంగా గ్రామదేవతలకు పూజలు

**భైంసా,జూన్ 23,సూర్య మేజర్ న్యూస్**
భైంసా మండలం మాటేగాం గ్రామంలో గ్రామంలో నేడు గ్రామదేవతలకు ఘనంగా బోనాలు,పూజా కార్యక్రమాలను



గ్రామస్తులు నిర్వహించారు.అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వీడీసీ చైర్మన్ రాజేశ్వరరావు పటేల్,క్యాషియర్ గంగారెడ్డి,దేవాదాయశాఖ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,క్యాషియర్ గణేష్,గ్రామ మాజీ సర్పంచ్ బి.లక్ష్మణరావు పటేల్,గ్రామస్తులు పాల్గొన్నారు.

శిశు మందిర్ పాఠశాలలో

### ఘనంగా యోగా దినోత్సవం



**భైంసా,జూన్ 21,సూర్య మేజర్ న్యూస్**
భైంసా పట్టణంలోని సుభద్ర నిలయం పులేనగర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవంను పాఠశాల విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యోగా టీచర్ గంగామణి మాట్లాడుతూ యోగా వలన మనిషి మానసికంగా దృఢత్వంగా మారి రోగాల బారిన పడకుండా ఉంటాడని అన్నారు.అలాగే ఈ సాంకేతిక యుగంలో మనుషులకు పని తక్కువైందని ప్రతిరోజు యోగ చేసి ఆరోగ్యం కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు బి.దేవేందర్,ఇంగ్లీష్ మీడియం అకాడమిక్ ఇన్చార్జి సల్ల పోతన్న,ఉపాధ్యాయులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### అత్యవసర సమయంలో రక్తదానానికి ముందుకు వస్తున్న హమారా సహారా యూత్ సభ్యులు.

**భైంసా,జూన్ 24,సూర్య మేజర్ న్యూస్**
భైంసా పట్టణంలోని జీడీఆర్ హాస్పిటల్‌లో గంగమణి అనే మహిళకు 3 గ్రాముల రక్తం ఉండటంతో హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారు.ఆసుపత్రి వైద్యులు వెంటనే రక్తం ఎక్కియ్యలని రోగి బంధువులకు చెప్పగా వారు హమర సహారా యూత్ స్టేట్ ప్రెసిడెంట్ అయ్యూబ్ అహ్మద్‌ను కలవగా ఆయన వెంటనే స్పందించి ఎల్లవేళలా రక్త దానానికి సిద్ధంగా ఉండే తన మిత్రుడు సంజీవ్‌కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న సంజీవ్ వెంటనే పట్టణంలోని జీవన్ దాన్ బ్లడ్ బ్యాంకుకు వచ్చి వేలల్లో ఒకరికి చాలా అరుదుగా ఉండే తన అమూల్యమైన ఏబి నెగిటివ్ రక్తాన్ని దానం చేసారు.ఈ సందర్భంగా అత్యవసర సమయంలో రక్తదానం చేసిన సంజీవ్‌ను రోగి బంధువులు,హమారా సహారా యూత్ ప్రెసిడెంట్ అయ్యూబ్ అహ్మద్ అభినందించారు.అనంతరం హమారా సహారా యూత్ ప్రెసిడెంట్ అయ్యూబ్ అహ్మద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ 3 నెలలకు ఒకసారి రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణాలను కాపాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హమారా సహారా యూత్ సభ్యులు వాజీద్ అలి,భైంసా టౌన్ ప్రెసిడెంట్ తంజిద్ కషిఫ్,బ్లడ్ బ్యాంకు నిర్వాహకులు గోపాల్,సచిన్ తదితరులు పాల్గొన్నారు.




### ఆఫీసర్లు సేవా దృక్పథంతో పనిచేయాలి

**బజార్హత్నూర్,జూన్ 24 ,సూర్య మేజర్ న్యూస్**
బజార్హత్నూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అజాడే జయశ్రీ కేవల్ సింగ్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఆఫీసర్ సమయపాలన పాటించాలని సూచించారు.అనంతరం జడ్పిటిసి మల్లెపూల నర్సయ్య మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.కలుషిత నీరు వలన వాంతులు,విరేచనాలు అవుతాయని గ్రామాల్లో వైద్య క్యాంపులు నిర్వహించాలని అన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. మండలంలో విద్యుత్ సమస్య అధికంగా ఉందని ఇది పునరావృతం కాకుండా చూడాలన్నారు. వివిధ గ్రామాలలోని సమస్యలను ఎంపీటీసీలు ఆఫీసర్లకు తెలిపారు. అదేవిధంగా చివరి సర్వసభ్య సమావేశం కావడంతో నాయకులను ఆఫీసర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్ , ఎంపీడీవో శ్రీనివాస్ , ఎమ్పె నరేష్ , ఆఫీసర్లు , మండల నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### చిన్న వయసును నుండే పొదుపు అలవర్చుకోవాలి

**కౌటాల,జూన్ 24, సూర్య మేజర్ న్యూస్**
తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కౌటాల శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక



అక్షరాస్యత కార్యక్రమాన్ని కౌటాల గ్రామంలోని భారతి విద్యా మందిర్ పాఠశాల యందు సోమవారం ఇంకా గ్రామంలోని మరోచోట కూడా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో శాఖ నిర్వహణ అధికారి నరసింహ స్వామి మాట్లాడుతూ పిల్లలకి చిన్నప్పటి నుంచే పొదుపు అలవాట్లు నేర్చుకోవాలని, ఆర్థిక క్రమశిక్షణను కలిగి ఉండాలని తెలిపారు. ఇంకా పిల్లలు ఇప్పటినుండే పొదుపు చేసుకొని చిన్నచిన్న మొత్తాన్ని వారి వారి బ్యాంకు ఖాతాలలో నిలువ చేసుకున్నట్లయితే, భవిష్యత్తులో విద్యార్థులకు అవసరమైన సమయంలో విద్యా రుణాలు తదితర అవసరాలలో అనుకూలంగా ఉంటుందని తెలియజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి చదువులలో ఉన్నతమైన మార్కులు సంపాదించి తల్లిదండ్రులకు సమాజానికి ఊరికి మంచి పేరు తేవాలని తెలియజేశారు. అలాగే ఈ సంవత్సరం ఎండలు అత్యధికంగా ఉండబోతున్నందున తరచుగా నీరు త్రాగడం చేయాలని తద్వారా ఎండదెబ్బ లాంటి రోగాల బారిన పడకుండా ఉంటారని తెలియజేశారు. బ్యాంకు ద్వారా నియమించబడిన ఫ్లాక్ కౌన్సిలర్ ఎల్. ప్రేమ్ రావు గారు మాట్లాడుతూ మొబైల్ ఫోన్లను ఎక్కడ పడితే అక్కడ చార్జింగ్ పెట్టుకోవద్దని తద్వారా జరిగే సైబర్ మోసాలకు లోను కావద్దని, తమ ఖాతాల యొక్క పిన్ నెంబర్లు ఎవరికి తెలియజేయవద్దని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో భారతీయ విద్యా మందిర్ హెడ్ మాస్టర్ దుర్గం గోపాల్ పాఠశాల ఉపాధ్యాయులైన రామ్ చందర్, నరేష్, రాజు, గణేశ్ పాల్గొన్నారు. ఇంకా ఈ రెండు కార్యక్రమాల్లో పాఠశాల విద్యార్థులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### కుక్కల బారి నుంచి కాపాడాలి: రావుల రాంనాథ్

**నిర్మల్ జూన్ 24, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లాలో కుక్కలు, కోతులు ప్రజలపై దాడులు చేస్తుంటే ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడంలేదని బీజేపీ నాయకుడు రావుల రాంనాథ్ మండిపడ్డారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నిన్న గాంధీచౌక్లో కుక్కల దాడిలో గాయపడి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే చీకట్లో సరైన చికిత్స అందించలేదన్నారు. వారికి సరైన వైద్యం అందించాలని కోరారు. పట్టణ ప్రజలను కుక్కల బారి నుంచి కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కాలనీలో మున్సిపల్ ఛైర్మన్ పర్యటన

### - మరి మిగతా కాలనీల పరిస్థితి ??

**నిర్మల్ జూన్ 24, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని భాగ్యనగర్ ప్రియదర్శిని కాలనీలో మున్సిపల్ ఛైర్మన్ ఈశ్వర్ సోమవారం పర్యటించారు.కాలనీలో నిలిచిన వర్షపు నీటిని, దెబ్బతిన్న రోడ్లను ఆయన పరిశీలించారు. రోడ్ల పై నిలిచిన వర్షపు నీటిని తొలగించాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు.ఏమైంది సారూ ఇదేదో కొత్తగచూస్తున్నట్టు చూస్తున్నారు. ఇది పాత సినిమానే ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో



మనందరం కలిసి చూసే సినిమానే ,మనం మంచిగచేపిస్తే కొత్తగా ఏమైనా మార్పు కనబడుతది పోయిన సంవత్సరం గిదే సమయంలో వచ్చి చూసిపోయి మళ్ళీ గిప్పుడొస్తే గిట్లనే ఉంటది. మీరు చూసేటి కాలనీలు ఇంకా చాలా ఉన్నాయి చూస్తే రోజంతా సరిపోదు చేపిస్తే రోజులు సరిపోవు గంతుంది కథ మురికి కాలువలు వున్నచోటనే ఇట్లుంటే మురికికాలువలులేనిచోట పరిస్థితి తల్చుకుంటేనే ఊహకు అందడంలేదు.మీరు ఒకసారి వచ్చి చూడడానికే అంత ఇబ్బందిగా ఉంటే అలాంటి కాలనీలలో నివాసం ఉండే వారి పరిస్థితి వారి నిత్యకృత్యాలు జరిగేదెలా దీనికి పరిష్కారం లేదా ప్రజలు ఇలాగే ఈ కష్టాలు అనుభవించాలా?? ఇలాంటి రోడ్లపైన రాకపోకలు సాగేదెలా బ్రతుకుబండి నడిచేదెలా!!!ఇప్పటికైనా మున్సిపల్ శాఖ ద్వారా ప్రభుత్వం తక్షణమే తగు చర్యలు తీసుకొని ఈ భాదలనుండి విముక్తి కలిగిస్తారని ప్రజావిన్నపం.నాయకులకు పదవులపై కుర్చీలపైన వ్యామోహంతో పార్టీలు మార్చుడంపై ఉన్న శ్రద్ధ ప్రజా అవసరాలు ప్రజా సంక్షేమంపైన ఉంచితే వారి పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది.

### ప్రభుత్వ పాఠశాలలో

## విద్యార్థులకు షీ టీంపై అవగాహన

**నిర్మల్ జూన్ 24, సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులు ఆకతాయిల పట్ల జాగ్రత్తగా ఉండాలని షీ టీం పోలీసులు అన్నారు. నిర్మల్ రూరల్ మండలం వెంగ్వాపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం షీ టీంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే షీ టీం నంబర్ లేదా 100ను సంప్రదించాలని విద్యార్థులకు వివరించారు. ఇందులో షీ టీం సభ్యులు రమాదేవి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.




### కన్వేయన్స్ డ్రైవర్ల

## రెండు నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలి

**మందమర్రి టౌన్, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి డివిజన్ పరిధిలోని జిఎం కార్యాలయం, కేకే ఓసి, ఏరియా వర్క్ షాప్, కాసిపేట, కేకే 5, రెస్క్యూ, ఆర్కేపి ఓసి, పలు విభాగాల్లో పనిచేస్తున్న కన్వేయన్స్ డ్రైవర్లకు గత రెండు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని, అధికారులు స్పందించి వెంటనే వారికి పెండింగ్ వేతనాలు చెల్లించాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) అనుబంధ కన్వేయన్స్ డ్రైవర్ల సంఘం ఏరియా నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఏరియాలోని అన్ని



గనులు, విభాగాలలో యూనియన్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేస్తూ విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు మాట్లాడుతూ గత రెండు నెలలుగా వేతనాలు లేకపోవడంతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాల కోసం వాహనాల యజమానులను అడిగిన బిల్లులు వచ్చాకే వేతనం ఇస్తామంటు నెలలు గడుపుతున్నారని, అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం లేకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. బిల్లులతో సంబంధం లేకుండా కార్మికులకు ప్రతి నెలా 7న వేతనాలు ఇవ్వాలని యాజమాన్యం ఉత్తర్వులు ఇచ్చిన, ఆచరణలో మాత్రం అమలు కావడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి, పెండింగ్ లో ఉన్న వేతనాలను ఇప్పించి ఆదుకోవాలని, లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కన్వేయన్స్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు

# కేంద్రం కుట్ర పన్నుతోంది

### - నేరుగా సింగరేణికి బొగ్గు గనులు కేటాయించాలి

### - ఐఎన్టీయూసీ నేత కాంపెల్లి సమ్మయ్య

**మందమర్రి టౌన్, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణకు ఆయువు పట్టులాంటి సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య ఆరోపించారు. సోమవారం మందమర్రి పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎంఎండిఆర్ చట్టానికి బిఆర్ఎస్ పార్టీ ఎంపీలు మద్దతు తెలుపడంతో ఈ పరిస్థితి దాపురించిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆరు జిల్లాలలో లక్షలాదిమంది ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తుందని, అలాంటి సింగరేణి సంస్థను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతోందని మండిపడ్డారు. తెలంగాణకు ఆయువు పట్టులాంటి సింగరేణి సంస్థకు వేలం నిర్వహించకుండా నేరుగా సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. సింగరేణి పరిరక్షణకై నూతన బొగ్గు గనుల కేటాయింపుల కోసం, కార్మిక సమస్యలపై ఐఎన్టీయూసీ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని, ఐఎన్టీయూసీ పోరాటాలకు కార్మికులందరూ కలిసిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్, యూనియన్ నాయకులు గొర్ల శ్రీనివాస్, బుస్స రాజేష్, ఐలవేణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వర్షానికి కూలిన ఇల్లు, తప్పిన ప్రాణ నష్టం



**మందమర్రి టౌన్, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్.**

ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి మందమర్రి పట్టణంలోని విద్యానగర్ ఎస్సీ ఎస్టీ కాలనీకి చెందిన ఆవునూరి లత ఇల్లు కూలిపోయింది. ఆ సమయంలో ఎవరు ఇంట్లో లేనందున పెను ప్రమాదం తప్పింది. మున్సిపాలిటీలో కాంట్రాక్టు కార్మికురాలిగా కూలి పని చేసుకుంటూ శిథిలావస్థకు చేరుకున్న ఇంటిలో ఇద్దరు కుమారులతో కలిసి లత జీవిస్తున్న తరుణంలో వర్షంతో ఇల్లు తడిసి కూలి పోవడంతో ఇల్లు మంజూరు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు లత కోరింది. ఈ మేరకు కూలిన ఇంటిని సోమవారం కాంగ్రెస్ నాయకులు సొతుకు సుదర్శన్, ఉపేందర్ గౌడ్ పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ జరిగిన సంఘటనపై చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మండల తహసిల్దార్ కు విషయం తెలియ పరచామని, ప్రభుత్వ పరంగా బాధితురాలిని ఆదుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంకు రమేష్, ఎండి సుకూర్ పాల్గొన్నారు.

## ఉత్పత్తి లక్ష్యాలను సమిష్టి కృషితో సాధించాలి

### - జిఎం ఏ మనోహర్

**మందమర్రి టౌన్, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను సమిష్టి కృషితో సాధించాలని ఏరియా జిఎం ఏ మనోహర్



సూచించారు. సోమవారం ఏరియాలోని కాసీపేట 1 గనిని జిఎం సందర్శించి, గని మ్యాప్ లను పరిశీలించి, అనంతరం గనిలోని 3 సీమ్-10 స్టోవింగ్ ప్యానల్ ను, వివిధ పని స్థలాలను స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం జిఎం మాట్లాడుతూ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపొందించడానికి తీసుకోవలసిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు సలహాలు, సూచనలు అందిస్తూ ఎల్లప్పుడూ అంకితభావంతో, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కేకే గ్రూప్ ఏజెంట్ వి రామదాసు, గని మేనేజర్ భూశంకరయ్య, గని అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం

## నిర్మల్ కలెక్టరేట్‌లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు

**నిర్మల్ జూన్ 24, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ కలెక్టరేట్ కార్యాలయంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం గతంలో దరఖాస్తు చేసుకొని వారిని దృష్టిలో ఉంచుకొని అధికారులు సోమవారం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. జిల్లాలో ఇప్పటివరకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకొని వారు తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.



సూర్య



## అధికారులంతా సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి

**- పునరావాసం పొందిన ప్రజలకు అన్ని వసతులు కల్పించాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి జూన్ 24, సూర్య మేజర్ న్యూస్**

మైసంపేట్, రాంపూర్ గ్రామాల పునరావాసిత ప్రజలకు మౌళిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కడెం మండలం కొత్త మద్దిపడగ, మైసంపేట్, రాంపూర్ పునరావాస గ్రామాల ప్రజలకు కల్పిస్తున్న వసతులపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పునరావాసం పొందిన ప్రజలకు అన్ని వసతులు కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ భూములను సాగుకు యోగ్యంగా చదునుగా మార్చాలని సూచించారు. చేపట్టనున్న పనులకు సంబంధించిన సమాచారాన్ని శాఖల వారీగా సమీక్షించారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ వంటి సౌకర్యాలు కల్పించాలని, పనులను అత్యంత నాణ్యవంతంగా చేపట్టాలన్నారు. పనులకు సంబంధించిన అంచనా వ్యయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధిహామీ పథకంలో ప్రతీ ఒక్కరికీ వంద రోజులు పని కల్పించాలని తెలిపారు. గ్రామంలోనే పాఠశాల,ఆరోగ్యకేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా ఇంచార్జి అటవీశాఖ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్,ఆర్డీవో రత్నాకల్యాని,డీఆర్డీవో విజయలక్ష్మి, జెడ్పీ సీఈవో గోవింద్, డిఈఓ రవీందర్ రెడ్డి, ఈఈ పిఆర్ శంకరయ్య, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం (ఏఐఏవైఎస్) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొల్లూరి రవి

**లక్షెటిపేట,సూర్య మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం ధర్మారావుపేటకు చెందిన కొల్లూరి రవిని నియమించి నట్టుగా ఆ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు నియమించారు. ఈ సందర్భంగా కొల్లూరి రవి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తానన్నారు. జిల్లాలో అంబేద్కరిజాన్ని యువతకు తెలియ జేస్తానన్నారు. అంబేద్కర్ యువజన సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానన్నారు.

## మూతపడ్డ పాఠశాలను పున: ప్రారంభోత్సవం

**ఖానాపూర్ రూరల్ జూన్ 24 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ పట్టణంలోని బస్టాండ్ ఏరియాలో ఉన్నటువంటి మండల్ ప్రజా పరిషత్ స్కూల్ బస్టాండ్ స్కూల్ తిమ్మాపూర్ పాఠశాలను సోమవారం పున: ప్రారంభించిన ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం మూతపడి నిరుప్రయోజనంగా ఉన్నటువంటి బస్టాండ్ స్కూల్ పాఠశాలను ఈరోజు పున:ప్రారంభోత్సవం చేశామని విద్యార్థులకు అందుబాటులో ఇంగ్లీష్ మీడియం స్కూలు ఏర్పాటు చేయించామని,ఎవరైతే కొందరు వ్యక్తులు ఇక్కడ పాఠశాల భూమిని కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు కట్టారో , పాఠశాల భూమిని కబ్జాకు గురికాకుండా విచారణ జరిపించి, భూమిని పాఠశాలకు వచ్చేటట్లు చేయిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం వైస్ చైర్మన్ కావలి సంతోష్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడర్ల గంగ నరసయ్య, కౌన్సిలర్స్ నాయకులు అమనుల్ల ఖాన్ ,కిషోర్ నాయక్ ,షబ్బీర్ పాషా ,మండల అధ్యక్షులు దొనికేని దయానంద్ , పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ ,ఖానాపూర్ పట్టణ,మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం

**- పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**

**నిర్మల్ జూన్ 24, సూర్య మేజర్ న్యూస్**

ప్రజలకు అవసరమైనపుడు పోలీసు స్పందనపైనే ప్రధానంగా దృష్టిసారిస్తానని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు, సోమవారం స్థానిక పోలీసు కార్యలయములో ఎస్పీ స్వయంగా ప్రజా పిర్యాదుల విభాగం నిర్వహించారు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పిర్యాదుదారులు హాజరై సమస్యలను తెలియజేసి అర్జీలను సమర్పించారు, వారికి అప్యాయంగా పలకరించి ఓపిగ్గా సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తగు ఆదేశాలు జారి చేయటం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రతే ప్రధాన లక్షం అని మరియు జిల్లా పరిధిలోని సామాన్యుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పవు, విద్వేషాలను రెచ్చగొట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాము అన్నారు.ప్రజలు నిర్భయంగా పోలీసు సేవలను వినియోగించుకుంటూ, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా,పోలీసులకు ప్రజలకు సంబంధాలు మెరుగుపరుస్తూ శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తరుణంలో ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజాదివస్ కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము. అనుమాస్పదన వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని దృష్టికి వచ్చిన,గంజాయి విక్రయం జరుగుతున్నా లేదా రవాణా చేస్తున్నా , వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేయాలి లేదా జిల్లా వాట్సప్ నెం.8712659599కు సమాచారం తెలియజేయాలని కోరారు.

**రామకృష్ణాపూర్ పోలీస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో**

## ఉచిత బుక్స్ పంపిణీ

**రామకృష్ణాపూర్, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ పోలీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ లోని బాలికల ఉన్నత పాఠశాలలో ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడైన శేఖర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 20వేల రూపాయల బుక్స్, పెన్నులు, పెన్సిల్, పౌచెస్, స్కేల్స్ మొదలైన ఏడు రకాలస్టేషనరీ ఐటమ్స్‌లను విద్యార్థినులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శేఖర్ బాబు మాట్లాడుతూ.. రామకృష్ణాపూర్ పోలీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏర్పడి ఏడు సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భంగా ఏడు రకాల వస్తువులను విద్యార్థినులకు పంపిణీ చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్న పోలీస్ మిత్రులకు ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా ఇంతకుముందు రామకృష్ణాపూర్ లో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలుపుతూ భవిష్యత్తులో రామకృష్ణాపూర్ లో అవసరమైన ప్రతి చోట మా అసోసియేషన్ తరపున సాధ్యమైనంత సహాయం చేస్తామని తెలియజేయడం జరిగింది, అదేవిధంగా అధ్యక్షులు శేఖర్ బాబు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బాలికలు మంచినీళ్లు తాగే విషయంలో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించి వారికి వాటర్ ప్యూరిఫైయర్ తన సొంత ఖర్చులతో ఇప్పిస్తానని హెచ్.ఎం అనురాధ మేడంకి హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సప్ప శ్రీనివాస్, రాజ్ కుమార్, కొల్లి రాజు, సతీష్ రామ్, శ్రీధర్, అక్కపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎడ్, డీఎడ్ అభ్యర్థుల ఆందోళన

**నిర్మల్ జూన్ 24, సూర్య మేజర్ న్యూస్**

టీచర్ల పోస్టులను పెంచాలని నిర్మల్ అభ్యర్థుల సంఘం అధ్యక్షుడు ఆనంద్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని లైబ్రరీ వద్ద బీఎడ్, డీఎడ్ అభ్యర్థులు ఆందోళన చేపట్టారు. పరీక్షల షెడ్యూల్ ఇవ్వకుండా వాయిదా వేయకుండా నిర్లక్ష్య వైఖరితో ఉంటూ టీచర్ల బదిలీలు, ప్రమోషన్లపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ఇప్పుడైనా ఖాళీ అయిన పోస్టులను పెంచి మెగా డిఎస్సీ వేయాలని అభ్యర్థులు డిమాండ్ చేశారు.

## గంజాయి సరఫరా,చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అడ్డుకోవాలి - జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల




**నిర్మల్ జూన్ 24, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా ప్రధాన కార్యాలయంలో ఇంటర్నేషనల్ డే ఎగైనెస్ట్ డ్రగ్ అబ్యూస్ అండ్ ఇల్లిసిట్ ట్రాఫికింగ్ ఈ నెల 26న రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సందర్భంగా సోమవారం జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల కరపత్రాలను ఆవిష్కరించినారు.జిల్లా వ్యాప్తంగా గంజాయి రవాణా పూర్తిస్థాయిలో నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి సరఫరా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అడ్డుకోవాలని అన్నారు. గంజాయి మత్తుకు అలవాటైన యువత, కార్మికులు తమ స్నేహితులతో కలిసి పట్టణ శివారు ప్రాంతాలలో గంజాయి వాడుతున్నారని, వారిపై నిఘా పెంచి గంజాయి వాడే కంని అడ్డుకట్ట వేయాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ వాడటం వల్ల జరిగే దుష్పరిణామాలను గురించి పాఠశాలల్లో, కళాశాలలో మరియు పబ్లిక్ ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా యువత అసాంఘిక కార్యకలాపాల వైపు పెడదారి పట్టి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ డిఎస్పి గంగారెడ్డి, పట్టణ/గ్రామీణ సిఐలు ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, సోన్ సిఐ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**- మందమర్రి ఎస్ఐ రాజశేఖర్**

**మందమర్రి టౌన్, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్.**

నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల బస్సులు నడిపితే జరిమానాతో పాటు చట్టపరంగా కఠిన చర్యలు వుంటాయని మందమర్రి పట్టణ ఎస్ఐ శివనీతి రాజశేఖర్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు మందమర్రి ఎస్ఐ ఎస్ రాజశేఖర్ సోమవారం మందమర్రి పోలీస్ స్టేషన్ లో పట్టణంలోని పాఠశాలల వాహనాల డ్రైవర్స్ కు ఎస్సై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. పిల్లలను తీసుకెళ్లే వాహనాలు తప్పనిసరిగా మంచి కండిషన్ లో ఉంచుకోవాలని, ఫిట్నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్, భద్రతా కోసం ఫయర్ సేఫ్టీ కిట్, ప్రథమ చికిత్స కిట్ లాంటివి తప్పనిసరిగా ఉండాలని, స్కూలు బస్సులను నడిపే డ్రైవర్ తప్పకుండా యూనిఫామ్? ధరించాలని సూచించారు. పాఠశాలల బస్సుల్లో ప్రయాణించేది చిన్నపిల్లలు కావడంతో బస్సు కదిలేటప్పుడు కిటికీల నుంచి పిల్లలు చేతులు బయటకు పెట్టకుండా గ్రిల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఇన్సూరెన్స్, పర్మిట్, అటెండర్ లేని బస్సులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. పాఠశాలలకు విద్యార్థులను తరలించే బస్ లలో పరిమితికి మించి విద్యార్థులను తరలించకూడదని అటువంటి వాహనాలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వాహనాల డ్రైవర్స్ పాల్గొన్నారు.

